# ప్రతిపక్ష పార్టీల అడ్రస్ గల్లంతు ఖాయం



మున్సిపల్ కాలనీలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

- అభ్యర్థి కాలేరు వెంకటేశ్

గోల్నాక/కాచిగూడ, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తన గెలుపునకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే ప్రతి పక్ష పార్టీల అడ్రసు గల్లంతు ఖాయమని ఆయన తెలిపారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బాపునగర్, చెన్నారెడ్డినగర్, మున్సిపల్ కాలనీ, అనంతరాంనగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. వందలాది మందితో కలసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షే మ కార్యక్రమాలు, గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటించారు.

**దేశంలో లేని విధంగా తెలంగాణ అభివృద్ధి..**

తెలంగాణ రాష్ట్రంలో పొరుగు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా జీవించాలనే విశాల హృదయం కలిగిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సుందర్‌నగర్‌లోని బవసార్ భవన్‌లో శుక్రవారం నిలకంఠ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు నిలకంఠ కమ్యూనిటీ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిని చూసి రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడంతో రాజకీయాలకు అతీతంగా ప్రజలు బీఆర్ఎస్‌వైపు మొగ్గు చూపుతూ, కేసీఆర్ పరిపాలనకు జేజేలు పలుకుతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు దృఢ సంకల్పంతో సీఎం, మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిలకంఠ సంఘం అధ్యక్షుడు వీరబద్రి శంకర్, అంబదాస్, కె.మహేశ్, హరికిషన్, జి.శంకర్, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మంగళ హారతులతో కాలేరుకు స్వాగతం పలుకుతున్న మహిళలు




ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న కాలేరు వెంకటేశ్

## కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



అంబర్‌పేట నియోజకవర్గాన్ని నలుగున్నర ఏండ్లలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశాడని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. శుక్రవారం తిలక్‌నగర్, గోల్నాక, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా కార్యకర్తలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను రెండవసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాయని పేర్కొన్నారు. ప్రకాశ్‌రావు, రవి, రాజు, రాజేశ్, అరుణ్, బాబురావు, పాల్గొన్నారు. – కాచిగూడ, నవంబర్ 17

## బీసీల హక్కులను అణిచివేస్తున్న మోదీ ప్రభుత్వం



కేంద్రం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బొల్ల మహేందర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్.కృష్ణయ్య అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేలాది మందితో వచ్చే నెల 13,14వ తేదీలలో 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని చేపట్టి పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచి వేస్తుందన్నారు. బీసీల జనాభాను అనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడంతో బీసీలు అన్ని రంగాల్లో వెనుబడి ఉన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, సి. రాజేందర్, రాజ్‌కుమార్, రామకృష్ణ, జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, నవంబర్ 17

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**

**Declaration about Criminal Cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **K. VENKATESHAM** H.No. 2-3-18/12 TULASI-NAGAR COLONY, GOLNAKA,AMBERPET, HYDERABAD

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

(Independent candidate should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **59 – AMBERPET**

**I K. VENKATESHAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (s) | Section (s) of Acts Concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1. | Not yet allotted | FIR No 251/2023 PS Kacheguda, Hyderabad, Date: 12/10/2023 | Pending | U/s 188,171-E of IPC and sec 3 r/w 7 of Religious institutions (Prevention of Misuse) Act 1998. Alleged that on 12-10-2023 one meeting organized at AKM High School, Kachiguda, Hyderabad. Arranged Food in which I have attended the meeting violating the model code of conduct. My name reported as A3 in the complaint. |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal Cases**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| N/A | N/A | N/A | N/A |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in the place of name of constituency

Sd/- **K. VENKATESHAM,**
Signature of Candidate